15. One Joint Director, Educational Methods and Psychology, National Institute of Community Development (Instruction Wing), Dehra Dun, Ministry of Community Development & Co-operation. Post temporary but likely to continue till the end of Third Five-Year Plan period. Pay:—Rs. 900—50—1200. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—45 years and below. Qualifications:—Essential:—(i) Second Class Master's Degree of a recognised University or its equivalent in either of the subjects of Education, Psychology, Sociology and Social Work. (ii) Research experience in Educational Methods and Psychology relating to adult learning. (iii) About three years' experience in a responsible capacity of training work connected with Community Development Programme and/or work on teaching in a University or academic institute of standing.

16. One Joint Director, Communications, Extension Methods and Techniques, National Institute of Community Development (Instruction Wing), Dehra Dun, Ministry of Community Development & Co-operation. Post temporary but likely to continue till the end of Third FiveYear Plan period. The appointment will be on contract basis for a period of four years. Pay:—Rs. 900—50—1200. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—Preferably below 45 years for all including Govt. servants. Qualifications:—Essential:—(i) Second Class Master's Degree of a recognised University, or its equivalent in either of the subjects of Sociology, Social Work, Public Administration, Social Anthropology and Economics. (ii) Field experience in Community Development work. (iii) About three years' experience in a responsible capacity and research connected with communication in learning/extension methods and techniques/welfare schemes in a Government or semi-Government organisation.

17. One Assistant Engineer (Electrical), Delhi Transport Undertaking, Municipal Corporation of Delhi. Post permanent. Other things being equal, Scheduled Castes/Tribes candidate would be preferred. Pay:—Rs. 350—25—500—30—590—EB—30—800—E B—30—830—35—900. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—35 years and below. Qualifications:—Essential:—(i) Degree in Electrical Engineering of recognised University or equivalent. (ii) About two years' experience of electrical installations in buildings.

18. One Port Medical Officer, Kandla Port Project, Ministry of Transport & Communication". Post permanent. Other things being equal, preference will be given to Scheduled Castes/Tribes candidate. Pay:—Rs. 260—15—440—20—500 plus non-practising allowance of Rs. 150 p.m. (Scale of pay is subject to revision in the light of Pay Commission's recommendations). Private practice of any kind will not be allowed. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—40 years and below. Qualifications:—Essential:—(i) At least second class Master's or three years Honours Degree in Modern Indian History of a recognised University. (ii) About two years' experience of research or teaching in Modern History and/or teaching of Modern History to University classes, or about two years' experience of work in a Government Record Office.

12. One Assistant Animal Husbandry Commissioner (Rinderpest), Indian Council of Agricultural Research. Post temporary but likely to continue indefinitely. Other things being equal, preference to be given to members of the Scheduled Castes/Tribes. Pay:—Rs. 700—50—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—between 35 and 45 years. Qualifications:—Essential:—(i) Degree or Diploma in Veterinary Science, preferably with post-graduate training in microbiology and epizootiology, or equivalent. (ii) About 5 years' practical experience of [illegible] graduate [illegible] and control of animal diseases.

(with specialisation in Agricultural Economics, or Economics), experience of conducting and guiding research in the field of Agricultural Marketing as evidenced by published papers. (iii) Experience of organising and/or supervising a department dealing with economic problems.

20. One Public Prosecutor, Special Police Establishment, Ministry of Home Affairs. Post permanent and reserved for Scheduled Castes candidate; if no such suitable candidate available, it will be treated as unreserved. Pay:—Rs. 590—30—800—E B—30—830—35—900. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—45 years and below. Qualifications:—Essential:—(i) Degree in Law of a recognised University or Bar-at-law of recognised Inn of Court of U K or Eire. (ii) About seven years' standing at the Bar and familiarity with criminal law and practice. (iii) Must have knowledge of Bengali.

21. One Lecturer in Rural Sociology, Extension Education Institute, Nilokheri, Ministry of Food & Agriculture. Post temporary but likely to continue. Post reserved for Scheduled Castes/Tribes candidate, if no such suitable candidate available, it may be treated as unreserved. Pay:—Rs. 400—400—450—30—600—35—670—EB—35—950 (Revised scale). Higher initial pay to specially qualified and experienced candidate. Age:—45 years and below. Qualifications:—Essential:—(i) Second Class Master's or equivalent Degree in Sociology or Agricultural Economics of a recognised University; OR Degree in Sociology or Agricultural Economics of a recognised University, with post-graduate degree in Extension or adequate knowledge of work in Extension Organisation. (ii) About three years' experience of teaching sociology in a recognised institution.

22. One Director of Study and Research in Public Administration, National Institute of Community Development, Mussoorie, Ministry of Community Development & Co-operation. Post temporary but likely to continue till the end of Third Five-Year Plan period. Pay:—Rs. 1100—50—1400. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—45 years and below. Qualifications:—Essential:—(i) Master's Degree in Public Administration of a recognised University, or its equivalent. (ii) About five years' teaching and research experience in Public Administration in a University or academic institute of same standard.

23. One Assistant Professor in English, German &

సర్ సి. రామలింగారెడ్డి కాలేజి, ఏలూరు

తెలుప తెలుపబడిన ఖాళీలకు యోగ్యతా పత్రములతోగూడిన దరఖాస్తులు కరస్పాండెంటుగారికి 5-7-62 తేదీన గాని, అంతకు ముందుగాగాని చేరేటట్లు చేయవలెను.

ఇంగ్లీషు, తెలుగుపండు ట్యూటర్లు, ఫిజిక్సు, కెమిస్ట్రీ లాటరీ & జూనియర్ లెక్చరర్లు సీనియర్ స్టైటర్లు మరియు కెమిస్ట్రీలో లెక్చరర్లు.

ట్యూటర్లు, జెనూన్ స్టైటర్ల ఖాళీలకు పోస్టుగ్రాడ్యుయేట్లు మరియు అనుభవ అర్హతలుగల వారికి ప్రాధాన్యతి చూపబడును. యూనివర్సిటీవారిచే నిర్ణయించబడిన జీతము మరియు మామూలు రెట్లుగల కరువు భత్యము యివ్వబడును.

అర్హతలు, వయస్సు, కులము మరియు పూర్వపు అనుభవము మొదలగువాటిని తెలుపవలెను. దరఖాస్తులయొక్క కాపీలను రిజిష్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వారికి మరియు వారికి పంపవలెను.

కోరికతో అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో యింటర్వ్యూకు హాజరు కావలసియుండును.

ఏలూరు, 22-6-62 } (కే. పి. రాజు), కరస్పాండెంటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంకేతిక విద్యాశాఖ

కాకినాడ, బాలికల ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రవేశములు:-

I. క్రింద యివ్వబడిన కోర్సులలో కాకినాడ, బాలికల ప్రభుత్వపాలిటెక్నికులో ప్రవేశించుటకు బాలికలనుండి దరఖాస్తులు ప్రిన్సిపాల్ గారికి 10-7-62 నగాని లేక అంతకు ముందుగాగాని చేరవలెను.

1. లైసెన్సియేట్ ఇన్ మెడిసిన్ ఇంజనీరింగ
2. ,, సివిల్ ఇంజనీరింగు.
3. డిప్లొమాకోర్సు ఇన్ కమర్షియల్ ప్రాక్టీస్.
4. సర్టిఫికేటు కోర్సు ఇన్ ఆర్కిటెక్చర్.

నిర్ణీతమైన దరఖాస్తు ఫారములు ప్రతి ఫారమునకు 50న.పై॥ చొ॥ రొకముగా గాని లేక మనియార్డరుద్వారా గాని కట్టి స్వంతచిరునామాగల 15 న. పైసల కవరు ప్రిన్సిపాల్, ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్, కాకినాడ, వారికి పంపి పొందవచ్చును.

II. కమర్షియల్ ప్రాక్టీస్‌లో డిప్లొమా కోర్సు 2 సం॥; మిగిలినకోర్సు ఒక్కొక్కటికి 3 సం॥ కాలము.

III. ఆంధ్రప్రాంతమునకు చెందినఅభ్యర్థినులు మాత్రమే ప్రవేశమునకుఅర్హులు. కాగా ఈ క్రింది అర్హతలు కలిగియుండవలెను:

1. ప్రవేశంకోరు సంవత్సరమున జూలై 1-వ తేదీనాటికి అభ్యర్థిని 15 సం॥ నాటి 21 సం॥ పూర్తి కాకుండా యుండవలెను. అయితే వెనుకబడిన జాతులు, ఆంగ్లో - ఇండియనులకు 1 సం॥, షెడ్యూలు కులములకు/తెగలకు 3 సం॥ ల వరకు వయోపరిమితి సడలింపబడును. ఏ పరిస్థితిలోగాని, దేనికివిషయములోగాని కనీస వయోపరిమితిలో ఎట్టి సడలింపులు చూపబడవు.
2. (i) యస్. ఆర్. ఇ. మరియు యస్.సి.ఇ. లలో ప్రవేశము కోరు అభ్యర్థినులు కాంపోజిట్ లెక్కలతో ఎస్.ఎస్.ఎల్.సి. లేక అప్పటి లెక్కలతో మెట్రిక్యులేషన్ లేక ఆంధ్రప్రభుత్వముచే గుర్తింపబడిన ఇంకేదైనా పరీక్షనమగు అర్హత కలిగియుండవలెను.
(ii) కమర్షియల్ ప్రాక్టీస్ 5 లో డిప్లమా కోర్సునందు ప్రవేశింపదలచిన అభ్యర్థినులు ఎస్.ఎస్.ఎల్.సి. లేక మెట్రిక్యులేషన్ లేక ఇతర సమానమైన అర్హత కలిగియుండవలెను.
(iii) ఆర్కిటెక్చర్‌లో ప్రవేశింపగోరిన అభ్యర్థినులు గుర్తింపబడిన విశ్వవిద్యాలయమునుండి లెక్కలు మరియు ఫిజికల్ సైన్సుతో పి.యు.సి. లేక సమానమైన అర్హత కలిగియుండవలెను.

IV. ప్రతిదరఖాస్తుతో అటెస్టు చేయబడిన అర్హతల పరీక్షా మార్కుల షీటు, వయస్సు సర్టిఫికేటు కాపీ మరియు అభ్యర్థిని వెనుకబడిన జాతులు/షెడ్యూలుకులము/తెగలకు చెందినవారని తెలుపుచో ఆ సర్టిఫికేటు రిజిస్ట్రార్ అధికారిచేగాని లేక డిప్యూటీ తహసీలుదారునకు తక్కువ కాకుండా గల అధికారిచేగాని ధృవీకరింపబడి పంపవలెను.

V. జీతము: ట్యూషనునకు ఫీజు తీసుకొనబడదు. అయితే అభ్యర్థిని ప్రవేశించుచున్నపుడు ఈ క్రింద తెలిపిన మొత్తము కట్టవలెను:

అటెండెన్సు ఫీజు	రు. 15/-
స్కూల్ కేంగళెగులు	2/-
అసోసియేషన్ ఫీజు	5/-
* కాషన్ డిపాజిట్టు	10/-

* (ప్రవేశించునపుడు ఒక్కసారి మాత్రమే చెల్లించవలెను.)

VI. స్కాలర్‌షిప్పులు: ప్రవేశించిన వారిలో 25 శాతము అభ్యర్థినులకు నెలకు 50/- రూపాయల చొప్పున సం॥ లో 10 నెలలు మెరిట్ మరియు నష్టి ప్రాతిపదికముగా తీసుకొని స్కాలర్‌షిప్పులు ఇవ్వబడును.

హైదరీ గూడా, హైదరాబాదు. } డైరెక్టర్, సాంకేతిక విద్యాశాఖ.

దక్షిణ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

నెం. SR/1/62

షెడ్యూల్డు కులములకు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థుల నుండి ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇతర కులములవారి దరఖాస్తులు గమనింపబడవు.

1 వర్గం: హెడ్ (డ్రాఫ్ట్స్‌మన్ సివిల్) జీతమస్కేలు రు.335-485 (ఎఎస్) ఒక యేడాదిపాటు యిచ్చే ఇంక్రిమెంటు కాలము నెలకు రు 275 స్టైపెండు యివ్వబడును ఖాళీలసంఖ్య 1. షెడ్యూలు తెగలకు కేటాయింపబడినది. వయస్సు: 1-7-62 తేదీకి 20-35 యేండ్ల మధ్య వుండవలెను. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటీనుండి సివిల్ ఇంజనీరింగునందు డిగ్రీపొందివుండవలెను.

2 వర్గం: ఫోర్మన్ (క్లోతింగ్ ఫ్యాక్టరీ) జీతమస్కేలు రు.450-575 (ఎఎస్) ఖాళీలసంఖ్య 1. షెడ్యూలు కులములకు కేటాయింపు. 1-7-62 తేదీ 25-50 సంవత్సరముల మధ్య వుండవలెను. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన అర్హతలతో ఇంగ్లీషునందు మంచి పాయి వుండవలెను. చక్కని డిసైనర్, కట్టర్ గానువుంటూ పురుషుల ఉడుపులను యే దరకములో నైనా కత్తిరింపగల సామర్థ్యము, బ్లౌజు సమూనాలు, మార్కింగ్ లేస్ తయారు చేయగల శక్తియున్ను వుండవలెను. బ్లౌజు సమూనాల గ్రేడింగునందు మంచి పరిజ్ఞానమున్ను, లేబర్ను, కంట్రోలు చేయుశక్తి వుండవలెను. టెయిలరింగు, కట్టింగులో గవర్నమెంటు పరీక్ష కావలెను. ఏదైన ఒక విదేశీయ డిప్లొమా కూడా పొందియుండవలెను. ఎన్నుకోబడిన అభ్యర్థులు రు. 3500 రొకము డిపాజిట్టుగా చెల్లించి అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

3 వర్గం: అసిస్టెంటు ఫోర్మన్ (క్లోతింగ్ ఫ్యాక్టరీ) జీతము స్కేలు రు. 370-475 (ఎఎస్) ఒక ఖాళీ షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది. వయస్సు, అర్హతలు: పై 2వర్గము వలెనే. ఎన్నుకొనబడినఅభ్యర్థులు పెర్మ్యూటేషన్ క్రింద రు. 2000 చెల్లించి, అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను.

4 వర్గం: కోర్టు ఇన్‌స్పెక్టర్: స్కేలు రు. 250-380 (ఎఎస్) ఒక ఖాళీ షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది. వయస్సు 1-7-62 నాటికి 20-35 యేండ్ల మధ్య వుండవలెను. అర్హతలు: లా గ్రాడ్యుయేటు అయి, 3 యేండ్లు కోర్టులో ప్లీడరుగా పనిచేసిన అనుభవము వుండవలెను. లా గ్రాడ్యుయేట్లుగా వుంటూ రైల్వేలో పని చేస్తున్న వారుకూడా - తొమ్మిదిరైల్వే డివిజన్ స్టేషన్‌లో యేబ్రాంచిలోనైనా కనీసం అయిదుయేండ్లు పనిచేసి వున్నచో - దరఖాస్తు చేయవచ్చును. స్త్రీఅభ్యర్థినులుకూడా దరఖాస్తు చేయవచ్చును.

5 వర్గం: అసిస్టెంటు (డ్రాఫ్ట్స్‌మన్ ఆర్మేచర్స్-(ఎలెక్ట్రికల్) జీతం స్కేలు: రు 150-240 (ఎఎస్) రోజుకు యివ్వబడే ఒకేడాది కాలము నెలకు రు80 స్టయిఫండు మరియు యితర కరువు బత్తెము అలవెన్సులు యివ్వబడును. ఒక ఖాళీ షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది. వయస్సు తేదీ 1-7-62 కి 20-35 యేండ్ల మధ్య వుండవలెను. అర్హతలు: మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానికి సమానమయిన పరీక్షతో ఎల్.ఇ.ఇ.పరీక్షప్యాసైవుండవలెను. డిప్లొమాగల అభ్యర్థులకు ప్రాధాన్యము వుండవలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు రు. 100/-ల రొక్కమును డిపాజిట్టుగా కట్టవలెను. స్త్రీఅభ్యర్థినులు కూడా దరఖాస్తు చేయవచ్చును.

6. వర్గం: ట్రెయిన్ ఎగ్జామినర్ అప్రెంటిస్ (ట్రాక్షన్) జీతమస్కేలు రు. 150-240 (ఎఎస్) (అప్రెంటిస్ కాలము ఆరు నెలలు. ఈ కాలంలో నెలకు రు. 100/- స్టయిఫండు ఇవ్వబడును. ఇది మారవచ్చును) 2 ఖాళీలు షెడ్యూల్డు కులములకు కేటాయింపు అయినది. వయస్సు: 1-7-62 తేదీకి 18-30 సం॥ ల మధ్య ఉండవలెను. అర్హతలు: ఎల్.ఇ.ఇ. పరీక్ష కావాలి లేక దానికి సమానము. డిప్లొమాకూడా వుండవలెను మరియు (i) ఎలెక్ట్రికల్ (ట్రాక్షన్)నందు (ii) (ఎ) ఎ. సి. & డి. సి. మోటార్లు స్టార్టర్లు (బి) ఆల్టర్నేటర్ టైపుతో పాటు సోలజ్ బ్యాటరీలయందు (సి) రక్షణమార్గము, రిలేస్ మరియు (డి) కంప్రెసర్‌లు, ఎగ్జాస్టర్లు యందుఅనుభవంగల వారినిగమనించెదరు.

2. లేక తత్సమానతతోడు అప్పటి కప్పుడు వలసిన యోగ్యతల ప్రకారం ఇతర అలవెన్సులుకూడా చెల్లించబడును.

3. దరఖాస్తులు నిర్ణయించిన ఫారములోనే పంపవలెను. ఈ ఫారములకు షెడ్యూల్డు కులములు/తెగలవారు 25 న. పైసలు చెల్లించి, ముఖ్యమైన రేంజ్ రైల్వేస్టేషన్‌నుండిగాని పొంది, పర్సనల్ ఆఫీసరు(రిజర్వేషన్), జనరల్ మేనేజర్ ఆఫీసు, దక్షిణ రైల్వే, పాత్కాపాసి, మద్రాసు-3, వారికి 14-7-1962 తేదీన సా॥ 5 గంటలలోగా ఈ క్రింది వానితో చేర్చుట పంపవలెను:

1. వయస్సు, విద్య, సాంకేతిక అర్హతలు & కులం విషయమై తగిన నిదర్శనములను ధృవపర్చు నకళ్ళన్ను మరియు
2. లోగడ అనుభవం, సర్టిఫికేటు వున్నచో అవివరములు తెలిపే సర్టిఫికేటు మెంటు.

ఫలితములు తెలిపికొనగోరువారు 0-15 న.పైసలు స్టాంపు అంటించిన స్వంత అడ్రసుగల కవరు. ఈ విషయమై రోజుకు ఈ క్రింద ప్రస్తుతి గలు జరుపబడును. ఎట్టి కోర్స్పాండెన్స్ చేసినా అభ్యర్థి ఉద్యోగములకు అనర్హులుగా భావింపబడును.

మద్రాసు-3. జనరల్ మేనేజర్



చిత్తూరు హిందీ ప్రచార సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల ఉపన్యసించినప్పటి చిత్రం. పరీక్షలలో నెగ్గినవారికి వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

విజయవాడ - బందరు రైళ్లవేగం హెచ్చింపు

బ్రాడ్‌గేజిగా మార్పు పూర్తి అయిన తరువాత చేయనున్నట్లు ప్రకటన

విజయవాడ, జూన్ 28: మచిలీపట్నం - విజయవాడ, భీమవరం - గుడివాడలమధ్య రైళ్ళవేగమును విజయవాడ - మచిలీపట్నం మార్గము బ్రాడ్‌గేజిగా మార్చడము పూర్తి అయినతరువాత హెచ్చించనున్నారు.

ఈ నెల 11 వ తేదీన వాల్తేరులో జరిగిన విజయవాడ డివిజన్ రైల్వేవాడకము దార్లసలహాసంఘం సమావేశమునకు ఈవిషయం తెలియజేయబడింది.

డివిజనల్ సూపరింటెండెంటు స్థానే డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. జి. రామన్. కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ డి. జగన్నాథము సమావేశమును నిర్వహించారు.

గత సమావేశములో చర్చించిన ప్రతిపాదనలపై తీసుకున్న చర్యలను సభ్యులకు వివరించారు.

విజయవాడ తెనాలి, గూడూరు లాంటి ముఖ్యమైన స్టేషన్‌లలో స్త్రీల నిమిత్తము విడిగా బుకింగ్ ఏర్పాట్లు చేయుట, బుకింగ్ ఆఫీసులను పగలు రాత్రులలో తెరవడము గూర్చి చర్చజరిగింది. గుంటూరు స్టేషన్‌లో బహిరంగప్రకటనలకు పరికరాలు ఏర్పాటుచేయబడిన పని, త్వరలో తెనాలిలో ఏర్పాట్లు చేస్తారని సభ్యులకు తెలియజేయబడింది.

మెయిల్, ఎక్స్‌ప్రెస్‌బసు ఆగే స్టేషన్‌లలో ప్లాట్ ఫారముల పొడుగు పెంచనున్నట్లు, సంగం జాగర్లమూడి స్టేషన్‌లో మంచినీటి పంపులను ఏర్పాటు చేయనున్నట్లు, తెనాలిలో గుడ్సు షెడ్డుకు విద్యుద్దీపాలు అమర్చనున్నట్లు కూడా రైల్వే అధికారులు సలహాసంఘం సభ్యులకు తెలియజేశారు.

సలహాసంఘం టైం-టేబిల్ మార్పులు గురించికూడా పరిశీలించారు. మచిలీపట్నం - విజయవాడ, భీమవరం - గుడివాడలమధ్య రైళ్ల వేగము హెచ్చింపు గూర్చి చర్చ జరిగింది. విజయవాడ - మచిలీపట్నం మార్గము బ్రాడ్‌గేజి చేయడము పూర్తి అయినతరువాత రైళ్ల వేగము హెచ్చించ బడుతుందని, గుడివాడలో వీలుగా కనెక్షనులు ఏర్పాటు చేయనున్నట్లు సభ్యులకు తెలియజేయబడింది.

విజయవాడ - బొంబాయి మధ్య ఒక రైలును నడిపే విషయాన్ని కేంద్ర రైల్వేకి సిఫార్సు చేయుటకు సలహా సంఘంవారు అంగీకరించారు.

విజయవాడనుండి గుడివాడకు ఉద యం పూట పోయే సరిదైనరైలు లేనందున విజయవాడనుండి 1084 నం బరు రైలు వేళలను మార్చాలని సిఫార్సు చేశారు.

శ్రీ ఆర్. గోవర్ధన్

మొరాకో - టునీసియాలలో భారత రాయబారిగా పనిచేసిన వీరిని వియత్నాం అంతర్జాతీయ అజ్ఞాయిక సంఘం అధ్యక్షుడుగా నియమించారు.

కొల్హాపూర్ రాజు దత్త స్వీకారానికి ప్రజల నిరసన

నగరంలో హర్తాళ్ ప్రదర్శనలు: పోలీసులచే బాష్పవాయు ప్రయోగం: కిర్పాన్

40 మంది కాన్‌స్టేబిల్స్, 6 గురు ఆఫీసర్లకు రాళ్ల దెబ్బలు: 60 మందికిపైగా అరెస్టు

కోల్హాపూర్, జూన్ 24: కోల్హాపూర్ సంస్థానాధీశుడు రాజా షాహజీ కాగాపూర్‌కు చెందిన రాజకుమారుడు దిలీప్ సింగ్‌రావును దత్తతచేసుకుని వారసునిగా స్వీకరించాలనుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు విపరీతమైన తీవ్రతలో ప్రదర్శనలు చేశారు.

'న్యూ పాలెస్' ముందు ప్రదర్శకుల పదులుగురికి తేలడానికి పోలీసులు, 62 బాష్పవాయు 'గోళాలను ఉపయోగించారు.

జిల్లాపోలీసు అధికారితో పాటు 40 మంది పోలీసులు గాయపడ్డారని, అరుగురు ఆఫీసర్‌లకు ప్రజలు విసిరిన రాళ్లు బాగాతగిలాయని తెలుస్తోంది. 6 గురు పౌరులను తీవ్రగాయాలైనందున ఆస్పత్రిలో చేర్చారు. 60 మందిని అరెస్టు చేశారు.

ప్రజలు ఒక లీపును రెండు కార్లను ధ్వంసంచేశారని కిటికీలు రాళ్లతో చితిగొట్టారని పోలీసుల కథనం. జిల్లా మాజిస్ట్రేట్ 144 వ సెక్షన్ విధించారు. సెక్షన్ 87 ను కూడా అమలుచేస్తున్నారు.

నగరమంతా యించుమించు హర్తాళ్ జరిపింది సినీమాలు మూసివేశారు. బస్సులు ఆపేశారు. ఈ ప్రదర్శనలకు కే. శే. కోల్హాపూర్ రాజారామ్ మహరాజ్ పత్నీమణి శ్రీమతి రాణివిజయమాల అధ్యక్షత వహించారు. ఈ విజయమాల మనుమణ్ణి దత్తు చేసుకోమని కోరుతూ కోల్హాపూర్ రాజకుటీరాక రాయబారం పంపారుకూడా. కాని దానిని మహారాజా తిరస్కరించారట. అదే యీ హర్తాళ్‌లకు, ప్రదర్శనలకు కారణమని తెలుస్తోంది.

పట్టణ ఆస్పత్రుల సలహా సంఘం

కేంద్రంచే ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 24: ఢిల్లీ తదితర పెద్ద పట్టణాలలోని ఆస్పత్రుల ఎమర్జెన్సీ, కాజ్యువల్టీ సర్వీసులను సమన్వయపరచటానికి వాటి నిర్వహణను మెరుగుపరిచే మార్గాలనిర్వహించటానికిభారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

సంఘానికి ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరక్టర్ జనరల్ డా. ఎస్. జంగల్‌వాలా అధ్యక్షులు. ఆరోగ్య మంత్రిత్వశాఖ సహాయకార్యదర్శి శ్రీ ఎ. ఎస్. బఖేల్, ఆయుర్వేదసేవల వైద్య దళం సలహాదారు సర్జన్ డైరెక్టర్ జనరల్, బ్రిగేడియర్ పి. టి. జోసఫ్, నల్లూరు క్రైస్తవ వైద్యకళాశాల ప్రిన్సిపాల్, డా. జాకోబ్‌చంద్ర, ఆరోగ్యశాఖ డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, డా. ఎం. జె హెచ్. రైటర్ సంఘంలో సభ్యులు.

పశ్చిమటర్కీలో వరదలు

15 మంది దుర్మరణం

ఇస్తాంబుల్, జూన్ 24: పశ్చిమ టర్కీ తీర ప్రాంతంలో వానలు భారీగా కురిసినందున వచ్చిన వరదలలో 15మంది మరణించారు. బురో మండరెస్ అనే నది పొంగి పొరలుతున్న సమయంలో బ్రిడ్జిపైనుండి నదిని దాటుతున్న ఒక లారీ బ్రిడ్జి కూలటంతో నదిపాలైంది. లారీలోని 7 గురూ మరణించారు. దాదాపు 500 పశువులు వరదలలో మునిగిపోయాయి.

కమ్యూనిస్టు పక్షం

కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 24: జూన్ 28 నుండి 4 రోజులపాటు జరుగనున్నట్లు కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యనిర్వాహక సంఘ సమావేశం అదే తేదీన ఢిల్లీలో జరుపబడుతుందని ఇచటి కమ్యూనిస్టుపక్షం కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

రైల్వే గుమాస్తా లంచం పట్టాడన్న కేసు కొట్టివేత

కిందికోర్టు విధించిన కారాగారశిక్ష హైకోర్టు అప్పీలులో రద్దు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 24: భారతి శిక్షాస్మృతి 161 వ సెక్షన్ క్రింద శిక్షకు గురిఅయిన దక్షిణ రైల్వే గుమాస్తా వి. శ్రీనివాసన్ చేసుకున్న అప్పీలును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మహ్మద్ అహమ్మద్ శుక్రవారం కొట్టివేశారు.

వి. శ్రీనివాసన్ సూళూరుపేటలోని దక్షిణరైల్వే పర్మనెంట్ వే యిన్‌స్పెక్టర్ కార్యాలయంలో గుమాస్తాగా పనిచేస్తుండేవాడు. ఇతడు కాంట్రాక్టర్ గ్యాంగు కూలీగా పనిచేస్తున్న పి. డబ్ల్యు. కాశీవద్దనుండి 60 రూపాయలు లంచం పుచ్చుకున్నాడనీ, కాశీను శ్వాసకు గాంగ్ కూలీగా ఖరారు చేయటానికిగాను ఈ లంచం తీసుకోబడిందనీ ఆరోపితమైంది. తనను లంచం అడుగుతున్న విషయాన్ని కాశీ అనువయంలో విజయవాడలో క్యాంపు చేస్తున్న హైదరాబాదు ప్రత్యేక పోలీసు సిబ్బంది ఇన్‌స్పెక్టరుకు తెలియచేశాడు. అంతట ఇన్‌స్పెక్టర్ పలపన్ని నిందితుడు కాశీవద్దనుండి లంచం పుచ్చుకున్న తరువాత నిందితుని నుండి ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఆ తరువాత ప్రత్యేక పోలీసు సిబ్బంది శేషులు విచారించే ప్రత్యేక జడ్జీ (రికం (హైదరాబాద్) ముందు శ్రీనివాసన్‌పై కేసు దాఖలు చేయబడింది.

పోలీసులు తనవద్దనుండి ధనం స్వాధీనం చేసుకున్నమాట నిజమేనని, అయితే తాను ఆ ధనాన్ని లంచంగా తీసుకోలేదనీ ముద్దాయి వాదించాడు. ఆ రోజున కాశీతనను తన ఆఫీసులో కలుసుకుని కొన్ని నిమిషాలు మాట్లాడాడనీ, ఆ తరువాత వెళ్లిపోయాడనీ, వెళ్లినవెంటనే తన టేబులుపై 60 రూపాయలు కనిపించాయనీ, ఆ 60 రూపాయలు కాశీదేనని ఉంటాడని భావించి ఆ మొత్తాన్ని తీసుకొని బయటికివచ్చి కాశీను పిలువబోతుండగా పోలీసులువచ్చి తనను పట్టుకున్నారని ముద్దాయి వాదించాడు.

ఉద్యోగం ఖరారు కాకపోవటానికి తాను కారణమని కాశీ భావించి ఉంటాడనీ అందువల్ల తన్ను పట్టించాడనీ నిందితుడు వాదించాడు.

కేసు విచారించిన ప్రత్యేకజడ్జి నిందితుని వాదాన్ని అంగీకరించక, ధనం పుచ్చుకున్నట్లు నిందితుడే అంగీకరించాడనీ, ఈ ధనాన్ని లంచంక్రింద తీసుకున్నాడని భావించవచ్చునని, అభిప్రాయపడిన ప్రత్యేక జడ్జి నిందితునికి లంచం పుచ్చుకున్న నేరానికి ఐ. పి. సి. 161 క్రింద ఆరుసెలలు కఠినశిక్ష విధించారు.

అందుపై నిందితుడు అప్పీలుచేయగా అప్పీలును అనుమతిస్తూ హైకోర్టు న్యాయమూర్తి తమ తీర్పులో ఇలా అభిప్రాయపడ్డారు.

కాశీ ఉద్యోగం ఖరారు కాకపోవటానికి కారణం అతనికి సంబంధించిన పోలీసు నివేదిక అందకుండా ఆలస్యం కావటమే. ఈ విషయంలో నిందితుడు తనకు సహాయం చేయజాలడని కాశీకు బాగా తెలుసు.అందువల్ల కాశీ నిందితునికి లంచం యిస్తానని ఉండడం. లంచం ధనంగా పేర్కొనబడుతున్న మొత్తం తనచేతికి పరిస్థితులలో అందినదే నిందితుడు వివరించాడు. ఇది అంగీకారయోగ్యంగా కనిపిస్తున్నది దీన్ని ఋజువు చేయటానికి సాక్షులను పరీక్షించటంకూడ జరిగింది.

కాశీ ఉద్యోగంఖరారుచేయించేవిషయంలో మరో రైల్వే ఉద్యోగి పైవలకుబడి ఉపయోగిస్తానని చెప్పి నిందితుడు లంచం గ్రహించి ఉంటాడని ప్రత్యేకజడ్జీ అభిప్రాయపడినా పోలీసులు దాఖలుచేసిన ఛార్జి షీటులో కానీ కోర్టువారు సిద్ధంచేసినఛార్జీ, ప్రాసిక్యూషన్‌వారు ప్రవేశపెట్టినసాక్ష్యంలో కానీ అలాంటిఆరోపణలేదు. అంతేకాక నిందితుడు ఆధనాన్ని లంచంగా గ్రహించదలచిఉంటేఅతడు ఆమొత్తాన్ని తన ఆఫీసుగదిలో రహస్యంగా తీసుకొని ఉండేవాడుకాని బహిరంగంగా వరండాలో తీసుకొని ఉండేవాడుకాడు.

ఈ పరిస్థితులలో పలపన్ని యిప్పించిన ధనాన్ని నిందితునివద్దనుండి పునః స్వాధీనం చేసుకున్నం మాత్రాన దాని లంచం కిందికిరాదని అభిప్రాయపడి న్యాయమూర్తి నిందితునికి విధించిన శిక్షను రద్దుగావించి అప్పీలును అనుమతించారు.అప్పీలుదారునితరఫున [illegible] అడివి బాబూరావు, ఎ. ఎస్. [illegible] పంతులు వాదించారు. ప్రభుత్వ పక్షాన శ్రీ పి. పద్మనాభరెడ్డి వాదించారు.

రొడీషియాలను వేరుచేసితీరాలి

కెన్నెత్‌కొండా హెచ్చరిక

ఎన్‌డోలా, జూన్ 24: ఉత్తర దక్షిణ రొడీషియాలను వేరుచేయకపోతే మిగిలేదేమీ ఉండదని ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసుకు శ్రీ కెన్నెత్ కొండా తీవ్రంగా హెచ్చరించారు.

ఫెడరేషన్ నుండి న్యాసాలాండ్‌ను మాత్రం వేరుచేసి ఉత్తర దక్షిణ రొడీషియాలను కలిపి ఉంచితే బ్రిటన్ ఘోరమైన తప్పిదాన్ని చేసిన దౌతుందనీ, ఇలాచేస్తే పక్షులకల్ల ఉత్తర రొడీషియా పరిస్థితులన్నీ దెబ్బతినగల జనీఆయన అన్నారు.

దక్షిణ రైల్వే

దక్షిణ రైల్వేపై ధనుష్కోటి ఫయర్ - తిరైమున్నార్ ఫయర్ మధ్య పాసింజర్లు, పార్సిలు, గూడ్సు మొదలుగువని రవాణాకై నడపబడుచున్న ఫ్రీ సర్వీసు, దక్షిణ రైల్వే స్టేషన్ మధ్య, వయా మరియు లంక ప్రభుత్వ రైల్వే స్టేషన్ మధ్య వారమునకు 6 రోజులు బుధులు 3 రోజులు మాత్రమే 15-7-62 నుండి నడుపబడును. పై తేదిమొదలు ధనుష్కోటినుండి మంగళవారము, గురువారము మరియు శనివారములలో నడుపబడును. తిరైమున్నార్ ఫయర్ నుండి ఆదివారము, బుధవారము మరియు శుక్రవారములలో నడుపబడును.

రైలు సర్వీసు, ధనుష్కోటినుండి యిరువైపులకు మరియు తిరైమున్నార్ ఫయర్ నుండి యిరువైపులకు యథాప్రకారం ప్రతిరోజూ నడుపబడును.

డీన్ కమ్యూనియల్ సూపరింటెండెంటు.

ప్రకటన

కొత్తగా విడుదలైన మొత్తమునకు అధికంగా చందావచ్చింది

మేము విడుదలచేసిన రు. 50 లక్షల యిన్వెస్టిమెంటు కేపిటల్ కొత్త హక్కుల ఇష్యూకు చందాలు అపరిమితంగా వచ్చినవని తెలుపుటకు మేము మిక్కిలి సంతసిస్తున్నాము. సుమారు 15 లక్షల విలువగల అదనపాటాలకు వసూలైన హెచ్చు మొత్తమును అదనపాటాల దరఖాస్తుదార్లకు త్వరలోనే వాపసు పంపుచున్నాము.

టి. ఏ. పాయ్
మేనేజింగ్ డైరెక్టర్,

SYNDICATE BANK

ది సెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: ఉడిపి, మైసూరు స్టేట్.





గంటల పంచాంగం

శ్రీశుభకృన్నామ సం॥ జ్యేష్ఠ బ॥ నవమి 1962 సం॥ జూన్ 26 మంగళవారం మం॥ నవమి. వ. 1-54; రేవతి వ. 3-43; శేషవర్జ్యం. వ. 5-5 వ॥ దశమి జూన్ 27 బుధవారం ఉ॥ దశమి వ. 11-48; ఆర్ద్రని వ. 2-76; వర్జం వ. 10-39 ల 12-10 వ.

ఆంధ్రపత్రిక

ఒకరేయవి యొనరింపని
వరవర యుపదేశము లన మనంబున కగు దా
వారులకు నవి సేయుటనికి
కరాయణము వరమధర్మపథముల్ తెల్లన్.
(మహాభారతము)

శ్రీశుభకృన్నామ సం॥ జ్యేష్ఠ బ॥ నవమి
మంగళ వార ం

కాశ్మీర్ తీర్మానం

భద్రతామండలిలో కాశ్మీరుపై ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టించాలన్న పాకిస్తాన్ పట్టుదల ఎట్టకేలకు నెగ్గింది. కాని ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టి నప్పుడే రష్యా దాన్ని వీటో చేస్తుందని అందరికీ తెలుసు. అందుకోసమే, అమెరికా ప్రతినిధి శ్రీ ఎడ్లాయ్ స్టీవెన్‌సన్ తీర్మానంపై ఓటింగు తర్వాత చేసిన ప్రసంగంలో అసలు సమస్యను గురించికాక, రష్యా వీటోనుగురించే మాట్లాడారు. ఈ ప్రసంగంలో రెండు అర్థాలు వున్నాయి. (1) కాశ్మీర్ సమస్యను అమెరికా ప్రచ్ఛన్న యుద్ధ సమస్యగా భావిస్తున్నది. (2) కాశ్మీర్ సమస్య సవ్యంగా పరిష్కారం కావడం అమెరికాకు ఇష్టంలేదు. మండలి చర్చలో అమెరికా వైఖరినే పాశ్చాత్య రాజ్యాలు బలపరచడంవల్ల వారికికూడా ఈసమస్యసజావుగా పరిష్కారం కావడంఇష్టంలేదనే చెప్పవలసివుంది.

ఎందుచేత ఈ రాజ్యాలకు ఈ సమస్య పరిష్కారం కావడం ఇష్టంలేదు? పాకిస్తాన్‌లోఇప్పుడు వున్న ప్రభుత్వం దాదాపుగా నియంతృత్వం వంటిది. ఇది నిల్చి వుండాలి అంటే, కాశ్మీర్ సమస్య అట్లా చల్లారకుండా మండుతూ వుండాలి. దేశంలో ఆ ప్రభుత్వం ఎట్టి అభివృద్ధినీ సాధించలేక పోతున్న కారణంచేత, దాని ఉనికికి ఇటువంటి సమస్యలు అవసరం అవుతున్నాయి. అమెరికా మొదలైన రాజ్యాలు కూడా పాకిస్తాన్‌లో ఈరకమైన తాబేదారీ ప్రభుత్వాన్నే వాంఛిస్తున్నాయి గనుక కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకుండా ఈ రాజ్యాలు అడ్డుపడుతున్నాయి.

ఇందులో ఇంకో విషయం కూడా వుంది. ఇప్పుడు పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్ ప్రాంతంలో అమెరికా విమానాశ్రయాలు ఏర్పాటుచేస్తున్నట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు. అందువల్ల కాశ్మీర్ సమస్య సవ్యంగా పరిష్కారం అయితే -అంటే కాశ్మీర్‌లో పాక్ దురాక్రమణ రద్దయితే- ఈ విమానాశ్రయాల గతి ఏమి అవుతుందో అని అనుమానం. అందుచేత కూడా అమెరికా, అమెరికాను బలపరిచే ఇతర రాజ్యాలు ఈ సమస్య పరిష్కారం కాకుండా చేస్తున్నాయి.

అమెరికా మొదలైన దేశాలు భారతదేశం అభివృద్ధిని తాము ఆకాంక్షిస్తున్నట్లు కబుర్లు చెబుతున్నానిజానికి వారికి ఆ విధంగా భారతదేశం అభివృద్ధి చెందడం ఇష్టం లేదని భద్రతామండలిలో వారు ప్రదర్శిస్తున్న వైఖరివల్ల తెలిసి పోతున్నది. భారతదేశం ఆర్థికంగా బలపడితే ప్రపంచంలో తటస్థ రాజ్యాల బలం, ఆఫ్రికా ఆసియా రాజ్యాలబలం అధికం అయిపోతుంది. ఇప్పుడు కాశ్మీర్ సమస్య అంటూ ఒకటి వుండి దానిమూలంగా పాకిస్తానులాన దండయాత్ర భయం ఏర్పడుతూ వున్నందువల్ల భారతదేశం రక్షణ ఖర్చుల క్రింద డబ్బును అధికంగా వ్యయం చేయవలసి వస్తున్నది. అంతమేరకు ఇతర ఆర్థిక అభివృద్ధికార్యక్రమాలపాలు దెబ్బతగులుతున్నది. కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ దురాక్రమణను అమెరికావంటి రాజ్యాలు బలపరుస్తున్నాయంటే, అందుకు ఇదికూడా ఒక అర్థం కావచ్చు.

కాశ్మీర్ సమస్య విషయంలో అమెరికా మొదలైన రాజ్యాలకు ఈ రకమైన స్వార్థచింతే లేకపోతే, ఈ రాజ్యాలు పాకిస్తాన్‌ను ఎప్పుడో మందలించి వుండేవి; ఎప్పుడో ఆ దేశం మండలి తీర్మానాలను పాటించి వుండేది. ఎప్పుడో అక్కడ 'జనవాక్యాన్ని' భారతదేశం నిర్వహించి వుండేది. కాని అమెరికా మొదలైన పెద్దరాజ్యాలు కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణను బలపరుస్తున్నందువల్ల, దురాక్రమణ దారుణ్ణి, దురాక్రమణకు గురియైన వాణ్ణి ఒకే స్థాయిలోపెట్టి ఈ సమస్యను పరిష్కారం చేద్దామని ప్రయత్నించడంవల్ల మండలి ఆదిలో భారతదేశం ఫిర్యాదు చేసిన సందర్భంలో చేసిన ప్రతిపాదనలు ఆ అనంతర పరిస్థితుల వల్ల కాలదోషం పట్టిపోగా ఈ రాజ్యాలు ఇప్పుడు ఆ విషయాన్ని గుర్తించికూడా గుర్తించనట్లు వ్యవహరిస్తున్నందువల్ల ఈ రాజ్యాలు ఇంకా పాక్ దురాక్రమణను బలపరుస్తున్నాయని అదురాక్రమణ ఆధారంగా తమ స్వార్థాన్ని సాధించుకోవడమే గాక భారతదేశం అభివృద్ధిని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయని వేరుగా చెప్పనవసరం లేదు.

ఈ విధంగా అయితే కాశ్మీర్ సమస్య ఎన్నడూ పరిష్కారం కాదు. పైగా భారతదేశానికి, పాశ్చాత్య రాజ్యాలకు సంబంధాలు చెడిపోగల ప్రమాదం కూడా వుంది. ఒక పనికిమాలిన తీర్మానం చేయించినంతమాత్రంచేత వున్న పరిస్థితులేమో హఠాత్తుగా మారిపోవు. అంతేగాక ఇందువల్ల పాకిస్తాన్‌ను సంతృప్తిపరచినట్లు కాదు సరికదా శ్రీ మీనన్ అన్నట్లు, ఇందువల్ల పాకిస్తాన్‌కు దురాక్రమణచింతమరింత ఎక్కువ అవుతుంది. పాశ్చాత్యరాజ్యాలు మధ్య ప్రాచ్యంలో ఇటువంటి పద్ధతులనే అనుసరించి పూర్తిగా విఫలం అయిపోయినా యి. ఇప్పుడు ఇక్కడ భారతవర్షంలో కూడా అదే జరుగుతుంది. ఈ విషయాన్ని వారు ఎంత త్వరగా గ్రహిస్తే అంత త్వరగా వారి విధానాలలో తగు మార్పులు వచ్చి, కాశ్మీర్ వంటి సమస్యలు పరిష్కారం కావలసిన పద్ధతిలో పరిష్కారం అయ్యే అవకాశం ఏర్పడుతుంది. లేదా వారి చర్యలవల్ల, విధానాలవల్ల ప్రపంచశాంతికి, భద్రతకు భంగం వాటిల్లగల ప్రమాదం ఏర్పడుతుంది.

హైదరాబాద్, జూన్ 20: శాంతి నిరాయుధీకరణల విషయమై రాష్ట్ర మహాసభ ఒకటి; జూన్ 30, జూలై ఒకటి తేదీలలో హైదరాబాద్‌లో జరుగగలదని తెలుస్తోంది.

రూర్కెలా ఫ్యాక్టరీ 3 వ కొలిమి పచ్చేనెలాఖరుకు ప్రారంభం

శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి: 10 లక్షలటన్నుల ఉక్కుఉత్పత్తి సాధించవచ్చుని మంత్రిహామీ

న్యూఢిల్లీ, జూన్ 25: రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీలోని యూనిట్ బ్లాస్ట్ ఫర్నేస్ వచ్చే నెలాఖరుకుగాని ఆగస్టు ప్రారంభంనాటికిగాని పని చేయడం ప్రారంభిస్తుందని భావిస్తున్నట్లు ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో వెల్లడి చేశారు. ప్రస్తుతం రెండు బ్లాస్ట్ ఫర్నేసులు పనిచేస్తూ వున్నాయి. అవి 60,000 టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తున్నాయి.

మూడవది కూడా పనిచేయటం ప్రారంభిస్తే 10 లక్షల టన్నుల ఉత్పత్తి అందనాను సాధించవచ్చునని భావిస్తున్నట్లు మంత్రి తెల్పారు.

మే, 1962 లో జూన్ 5 లో జరిగిన సమావేశంలో చర్చింపబడిన ముఖ్యాంశాలు సాల్వేన ప్రతిపాదనం ముసాయిదా నివేదిక, రూర్కెలా ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తి శక్తిని అందుకోవటానికి తీసుకోవలసిన చర్యలు అని వారొకరి ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ వారు ఫ్యాక్టరీ ఉత్పత్తి విషయంలో ఏ ఒక్కరిపై నిందిమోపవలసిన పనిలేదని ఫ్యాక్టరీలో పేలోటు వున్నట్లు సాల్వేన కమిటీ నివేదిక వెల్లడి చేసిందని చెప్పారు.

10 లక్షలటన్నుల అంచనా సాధించటానికి ప్రభుత్వం చేయగలిగిన దంతా చేస్తున్నదని ఫ్యాక్టరీ అభివృద్ధి పరచటం దోషములను తొలగించుకున్నాక నే అని వారు తెల్పారు.

అస్సాం వరదలు

జోర్హాట్ (అస్సాం), జూన్ 24: ఎగువ అస్సాంలోని ప్రస్తుత బ్రహ్మపుత్రా నది వరదలవల్ల డిబ్రూగఢ్ సబ్‌డివిజన్‌లోని పేలాది నదిరేవు పైభాగ ప్రదేశం త్వరగా దెబ్బతిన్న ఉక్కుకుటుంబాలు నిరాశ్రయులయ్యారని నేడిక్కడి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ఛాలిహా వెల్లడి చేశారు.

కేంద్ర ఆర్థిక మంత్రి, శ్రీ మొరార్జీ దేశాయ్ వెంట రెండు రోజులు అస్సాం పర్యటించి శ్రీ ఛాలిహా నేడిచటికి చేరుకున్నారు.

వరదబాధితులకు తగు క్షేమ నివారణ చర్యలు కలిగించవలసిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలివ్వబడినట్లు వారు తెలియజేశారు.

పజాస్వామిక రాజ్యాంగం

తూర్పు పాకిస్తాన్ నాయకుని అభ్యర్థన

ఢాకా, జూన్ 25: తూర్పు పాకిస్తానకు ఆరు నెలలలో ప్రజాస్వామిక యుతమైన రాజ్యాంగాన్ని రచించే నిమిత్తం వివిధ వర్గాల ప్రతినిధులతో కొత్తగా ఒక సంఘాన్ని ఏర్పాటు చెయ్యడం అవసరమని తూర్పు పాకిస్తాన్ ప్రముఖ నాయకులు తొమ్మిదుగురు నిన్న నొక ప్రకటనలో పేర్కొన్నారు. వీరు రద్దయిన రాజకీయ పక్షాలలో ప్రముఖస్థానం వహించినవారు. ప్రభుత్వంలోను, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వంలోను మంత్రిపదవి వహించిన వారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం యింకా నెలకొనవలసి వున్నదని, అస్థిత్వం అయూబ్ ప్రజాస్వామ్యం గురించి ఆశ కల్పించారేకాని అమలులోకి తేలేదని వీరు విమర్శించారు.

శ్రేయతులు హమీదుల్ హక్ చౌధురి, అతావుల్ రహ్మాన్‌ఖాన్, షేక్ మజీబుర్ రహమాన్, అబుల్ హుసేన్ సర్కార్, పయాద్ అజీజుల్ హక్, నూరుల్ అమీన్, యూసఫ్‌ఆలీ చౌధురి, మౌలానా పీర్ మొహమ్మద్దీన్ అహమ్మద్, డాక్టర్ మహమ్మదాలీ సంయుక్తంగా చేసిన ఈ ప్రకటనలో ప్రజా ప్రతినిధులు తయారు చేసిన రాజ్యాంగంతప్ప మరి దేనికీ స్థిరత్వం వుండబోదనే అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

ఎన్నికలకోట్ల జనాభాలో 80 వేల మందికి పోటు వున్నదని, వారు ఎన్నుకొనే ప్రతినిధుల చట్టాలకు ప్రజాబలం తగినంత వుండదని వారు విమర్శించారు కూడా.

ఈ మూడు వారాల అనుభవంద్వారే ప్రస్తుత రాజ్యాంగాన్ని పూర్తిగా మరమ్మత్తు చేస్తే తప్ప శ్రేయస్సు ఒనగూరదని తేలిపోయిందన్నారు కూడా.

కలకత్తా, జూన్ 23: మెయిలు బట్టలో ఆర్. ఎమ్. ఎస్. గ్రైలుపెట్టెలను ప్రయోగాత్మకంగా పైన ఏర్పరచిన ఏరియల్ వేయాలని తింతిపాలా సంకేమ పంపలి సిఫార్సు చేసింది. శ్రీ జగజ్జీవనరాం అధ్యక్షతన సమావేశమైన యీ మండలి తంతి తపాలా ఉద్యోగుల పిల్లలకు తొలి విడతగా 200 స్కాలర్‌షిప్‌ల నిచ్చే పథకాన్ని ఆమోదించింది. ఈ పథకానికి పాలీనా ఒక లక్షరూపాయిలు ఖర్చుకాగలదని భావిస్తున్నారు.

ఫ్రెంచి అణ్వస్త్రం తయార్

అమెరికాను ప్రాధేయపడాల్సిన పనిలేదట

పారిస్, జూన్ 23: ఫ్రాన్సుకు అణ్వస్త్రం సిద్ధంగావున్నదని ఫ్రాన్స్-నాయర్ అనే పత్రిక పల్లడించింది. ఫ్రెంచివిమానాలు మోసుకు పోగల చిన్నరకం ఫ్లోటోనియంబాంబులు పెద్ద ఎత్తున తయారుచేయడం సాధ్యమైందని తెలిపింది. ఇక అణ్వస్త్రరహస్యాలకై అమెరికాను అర్థించ పనిలేదని వివరించింది.

అరీరియా పోలీస్‌దళాల్లో యూరోపియన్లకు సానం

లోపరో నాయిర్, జూన్ 22: అరీరియన్ సహాయపోలీసు దళంలో యూరోపియన్లను చేర్చుకోవడానికి అరీరియా శాసనసభ ప్రభుత్వం ఆంగీకరించింది. వీరిలో మొదటి జట్టు సంఖ్య 225 వుంటుంది.

రక్షణ, సమష్టివిపణి సమస్యలపై మాక్మిలన్‌తో రస్క్ చర్చలు

పాశ్చాత్యుల మధ్య కొన్నింటిపై విభేదాలు

లండన్, జూన్ 25: బరోపాలో పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ రోమ్‌నుంచి నిన్న యిక్కడకు వచ్చిన రెండు గంటలలోనే ప్రధాని శ్రీ మాక్మిలన్‌ను కలుసుకొని వివిధ సమస్యలపై సమాలోచనలు జరిపారు.

అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో వచ్చిన పరిణామాలను, అమెరికా విధానంపై పడగల ప్రభావాన్ని పరిశీలించేందుకే శ్రీ రస్క్ బరోపాలో పదిరోజుల పర్యటన తలపెట్టారు. ఆయన మొత్తం ఆరు బరోపా రాజధానులను సందర్శిస్తున్నారు.

విమానాశ్రయంలో శ్రీ రస్క్ విలేఖరులతో ముచ్చటిస్తూ ప్రధానాంశాల విషయాలలో పాశ్చాత్యుల మధ్య దృఢమైన ఏకాభిప్రాయం కలదన్నారు. తిరోగతి కార్యక్రమం గురించే ఆలోచించవలసి వున్నదన్నారు.

సమష్టి విపణిలో బ్రిటన్ చేరిక గురించి, దానివల్ల అణ్వస్త్ర యుద్ధ తంత్రం, ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ ప్రపంచ వాణిజ్యంలలో రాగల మార్పులు గురించి బ్రిటిష్ వాయకులలో చర్చించవలసి వున్నదన్నారు.

ఇక తీసుకోదగు చర్యలు గురించి పాశ్చాత్య రాజ్యాల మధ్య అభిప్రాయ భేదాలు రావచ్చునని, అయితే అంతిమ నిర్ణయాలు జరిగినప్పుడు బరోపా బలం పెరగడమనేది తిథ్యమని ఆయన వాక్రుచ్చారు.

కాశ్మీర్ పై ఐర్ తీర్మానం

ప్రపంచశాంతి నిరాయుధసభ ఖండన

కలకత్తా, జూన్ 24: కాశ్మీర్ సమస్యలో ఇంగ్లండ్ భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని, అంతిమంగా చాలా ఎక్కువ అణ్వస్త్ర ప్రయోగాలు చేయాలని అమెరికా పట్టుకాన్ని ఖండిస్తూ జేడిక్కడ జరిగిన ప్రపంచ శాంతి, నిరాయుధీకరణ సభ తీర్మానించింది.

పశ్చిమ బెంగాల్ శాంతి సంఘం ఆధ్వర్యాన జరిగిన ఈ సభ కాశ్మీర్ తీర్మానాన్ని వీటో చేసిన రష్యా చర్యను అభినందించింది.

బ్రిటన్ అమెరికాలు స్నేహ పైఖరి నవలంబించటంలేదని రాజ్యసభలో నిన్న ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగాన్ని ఈ సభ వేరొక తీర్మానంద్వారా సమర్థించింది. కాశ్మీర్ విషయంలో భారత ప్రభుత్వ వైఖరిని పూర్తిగా బలపరచింది. ఆక్రమిత ప్రాంతాలనుండి పాకిస్తాన్ తన బలాలను వెంటనే ఉపసంహరించాలని కూడా ఈ మహాసభ కోరింది.

బొంబాయిలో

మహారాష్ట్రానికి సంబంధించిన సాధారణ నిరాయుధీకరణ, శాంతి మహాసభను రాష్ట్ర గవర్నర్ డా. పి. సుబ్బరాయన్ జూన్ 23 వ తేదీన బొంబాయిలో ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభకు శ్రీమతి రాజేశ్వరీ నెహ్రూ అధ్యక్షత వహించారు.

అన్నిరకాల అణ్వస్త్ర పరీక్షలపై వెంటనే అంతిమ నిషేధాలని మహాసభ అరించింది. దీనికి సాధారణ సమగ్ర నిరాయుధీకరణను, అంతర్జాతీయ ఉద్రిక్తతల ఉపశమనానికి సంబంధం ఉందని మహాసభ వివరించింది.

అణ్వస్త్ర పరీక్షల పరిశీలనా కేంద్రాలను లెట్స్టర్ జ్యాలలో నెలకొల్పాలని భారత రక్షణమంత్రి శ్రీ మీనన్ జెనీవా మహాసభలో చేసిన సూచనను మహాసభ బలపరచింది.

జెనీవా సంప్రతింపులు జరుగుతుండగా పరీక్షలకు పూనుకోవలసిన ప్రధాని నెహ్రూ చేసిన అభ్యర్థనను మహాసభ బలపరచింది.

గాంధీ శాంతి సంస్థ ఆధ్వర్యాన యిటీవల ఢిల్లీలో జరిగిన అణ్వస్త్ర వ్యతిరేక మహాసభ యిచ్చిన పిలుపును మహాసభ బలపరచింది.

అమెరికన్ స్త్రీలు

—వారి స్వచ్ఛంద సేవాసక్తి

శ్రీమతి ఎలియనార్ రూజ్వెల్టు

పెక్కు దేశాలలో వలె అమెరికన్ స్త్రీలు అన్నిరకాల స్వచ్ఛంధ సేవలలో ప్రముఖ పాత్రను ధరిస్తారు. పురుషులు పెక్కు స్వచ్ఛంద పదవులు నిర్వహిస్తున్నప్పటికీ గోజంతా ఇంటా బయటా చేయవలసిన స్వచ్ఛంధ సేవలలో ఎక్కువ భాగాన్ని మహిళా స్వచ్ఛంధ సేవికలే చేస్తున్నారు.

ఉదాహరణను చర్చి పనుల గూర్చి ఆలోచించండి. చర్చికి అనుబంధంగా స్త్రీల విభాగమొకటి వుంటుంది. ఈ అనుబంధ చర్చి స్వాధీనంగానే గాక లిఖిత తమ చర్చికి ప్రతినిధులున్న కొన్ని నిర్వీత ప్రదేశాలలో చేపట్టకు సేవ చేస్తుంది. ఈ స్త్రీలు యువజన సంస్థలకు పురుషుల సమాపేళాలో తిరిగిరాముఖ్య పని వేళాలో ఫలహారాలను అందించటంలో సాయపడతారు. తలయగా ఈ స్త్రీలు జైలు పక్షవానికి వివిధ కార్యక్రమాలపై ప్రసంగాలకు సమావేశాలు ఏర్పాటు చేయటానికి సాయపడతారు. చర్చిలోని పైభాగాన్ని పుష్పాలతో అలంకరించటం కొలాలకు తగినట్లుగా చర్చిని అలంకరించటం సాధారణంగా చర్చిలోని ఒక మహిళా సంఘం చూసుకుంటుంది. చర్చి నిర్వహణ పేరిటగా ఉపయుక్తంగా జరగటానికి తోడ్పడే వేలాదిపనులను స్త్రీలు చూసుకుంటారు.

స్త్రీలు స్వచ్ఛంధసేవను ఎక్కువగా వినియోగించుకునే రంగాలు ఇంకా చాలావున్నాయి.

బాలికాశిబిరాల బృందాలకు నాయకత్వం వహించటానికి స్త్రీలు కొందరు వున్నారు, 'కబ్ స్కౌట్' లాంటివే చిన్నపిల్లల జట్టుకు నాయకత్వం వహించి పిల్లలను క్రీడా సమూహాలతో చూస వారికి విరోధ కాలక్షేపం కల్పించటానికి 'జెన్ మదర్స్' కావాలి. బాలశిబిరాల విషయంలో పురుషులే స్వచ్ఛంధ సేవకులుగా పనిచేస్తారు. కాని ఇంతకన్నా ఎక్కువగా స్త్రీల స్వచ్ఛంద సేవకు అవసరం కలిగివున్నది రెడ్ క్రాస్ సంస్థ ఆస్పత్రులను తిరిగి తిరిగి సక్రమంగా పందర్శించే 'గ్రేడీస్'కు చెందిన స్త్రీలింకా ఎంతో మంది వున్నారు.

అమెరికన్ హెర్స్ సంస్థ వంటి బొధనావసరాలు కలసంస్థల్లో ఎక్కువ పనిని నిర్వహించేది ముఖ్యంగా స్త్రీలే స్వచ్ఛందసేవికలు ఆస్పత్రుల్లో పిల్లలకు వయోజనులకు సేవచేస్తారు. సభ్యత్వాన్ని కోరే వర్గాలకు సలహాని సమాచారం అందిస్తారు. రోగ పరిజ్ఞానం సహాయం అవసరమైన పెక్కు ఇతరరోగాలకు కూడా ఇట్టి బృందాలు ఏర్పాటుచేయబడి వుంటాయి.

ప్రజా విద్యా శ్రేయస్సును గోరి స్త్రీలు అపూర్వమైన సేవ చేస్తున్నారు. తల్లిదండ్రులు ప్రధాధ్యాయుల సంఘాల ద్వారా స్త్రీ పురుషులు కలిసుంటిలా మ పాఠశాలకు ఇతోధికంగా సేవ చేస్తున్నారు.

ప్రజాస్వామ్యానికి అతి ముఖ్యమైనదని నేను భావిస్తున్న స్వచ్ఛంధ సంస్థ ఒకటి అమెరికాలో వున్నది. దాని పేరు 'స్త్రీ వోటర్ల లీగ్'. పరుగుహితమైన ప్రతిపక్షపే ఈ లీగ్ స్త్రీలు ప్రభుత్వం గూర్చి తెలుసుకొనటానికి, సాధిక, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రభుత్వ మేలాపని చేస్తుందో అర్థం చేసుకోవటానికి పనిచేయడుతుంది. కలిసితో జరుగుతున్న కొన్ని విషయాలలో ఆసక్తివుంటే వాటిని పాసుకుల పరచటానికి రాజకీయ పనివత్తిడి అవసరమనే సంగతిని ఈ సంస్థ స్త్రీలకు బోధిస్తుంది.

కార్మిక స్థితిగతుల గూర్చి మొట్టమొదటివారిగా చాలా చిన్నతనంలో నేనే నేర్చుకున్నాను. స్త్రీలు, పిల్లలకు యూనియన్లలో స్థానంలేని కారణంచే వారిని ఇబ్బందులు పెట్టి తక్కువ కూలికి పనిచేయించుకునేవారు. 'వీనియోగదార్ల లీగ్' అనే సంస్థ వారు తొలిసారిగా ఈ విషయాలు తెల్పింది. ఈ సంస్థ కార్మికుల స్థితిగతులను పరిశీలించి వ్యాపాలు రచించి వాటిని ప్రజల కందజేసేది.

తిర్వాత జాతీయ స్త్రీల వ్యాపార యూనియన్ లీగ్‌లో సభ్యురాలిని కావటంతో నేను మరికొంత తెలుసుకున్నాను. పురుషుల యూనియన్లతో ఆ సంబంధం కలిగించుకోవటంద్వారా పనులు చేసే స్త్రీలు స్వయంగా తమ స్థితిగతులను మెరుగు పరచుకోవటానికి చేసిన యత్నమే ఈ సంస్థ. ఈ సంస్థ ప్రారంభంలో పని చేయలేకపోయింది. చాలా ఎళ్ళవరకు కార్మికోద్యమంలో నే ఈ పొరపాటం జరిగింది. క్రమక్రమంగా తమకు కూలీ తక్కువగా ఇవ్వటానికి కారణం స్త్రీలు. అంతికన్నా తక్కువ కూలికి ఎవరికి పిల్లటమేనని పురుషులు గ్రహించి స్త్రీలనుకూడా తమ యూనియన్లలో చేర్చుకో వారంభించారు.

ఈ యూనియన్లతో సంబంధం ఏర్పరచుకున్నరోజుల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో విద్యాధ్యాపకవర్గం గూర్చి నేను తెలుసుకోవారంభించాను. మొదట పరిపాలనకు రాజకీయ పనివత్తిడి అవసరమనే సంగతిని ఈ సంస్థ స్త్రీలకు బోధపరుస్తుంది.

కార్మిక స్థితిగతుల గూర్చి మొట్టమొదటివారిగా చాలా చిన్నతనంలో నే నేర్చుకున్నాను. స్త్రీలు, పిల్లలకు యూనియన్లలో స్థానంలేని కారణంచే వారిని ఇబ్బందులు పెట్టి తక్కువ కూలికి పనిచేయించుకునేవారు. 'వీనియోగదార్ల లీగ్' అనే సంస్థ వారు తొలిసారిగా ఈ విషయాలు తెల్పింది. ఈ సంస్థ కార్మికుల స్థితిగతులను పరిశీలించి వ్యాపాలు రచించి వాటిని ప్రజల కందజేసేది.

